www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి సహకరిస్తా





### దేవస్థాన అభివృద్ధి పనులపై అధికారులతో చర్చ

### టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం.రవీంద్రనాథ్ రెడ్డి

**వేంపల్లె,జూన్06.అక్షర టైమ్స్:-** పులివెందుల తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం. రవీంద్రనాథ్ రెడ్డి శనివారం వేంపల్లె సమీపంలోని శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు హరి ప్రవీణ్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం చైర్మన్ పీవీ రమణ దుశ్శాలువాతో రవీంద్రనాథ్ రెడ్డిని సత్కరించారు. తదుపరి ఆలయ పరిసరాలను పరిశీలించిన రవీంద్రనాథ్ రెడ్డి, దేవస్థానంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి కడప సుభాష్, దేవస్థానం చైర్మన్ పీవీ రమణ లతో చర్చించారు. దేవస్థానం చుట్టూ ప్రాకారం, రాజగోపురాల నిర్మాణం, ఆలయ ప్రాంగణంలో ఫ్లోరింగ్ పనులు, అలాగే ఎద్దులకొండ అడుగు భాగం నుంచి పై వరకు ఉన్న రహదారికి రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించిన వ్యయ అంచనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా పనులకు సంబంధించిన అంచనాలు సిద్ధమైన వెంటనే తనకు తెలియజేయాలని సూచించారు. దేవస్థానం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ ఎం. జోగిరెడ్డి, టిడిపి మండల పరిశీలకులు రఘునాథరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ ఎస్. రామముని రెడ్డి, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టౌన్ క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్, సింగారెడ్డి శివకృష్ణ రెడ్డి, చంద్రశేఖర్ (దిల్మాంగే), ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

### జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



**వేంపల్లె,జూన్06.అక్షర టైమ్స్:-** స్థానిక మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ తన తల్లి లక్ష్మీదేవి వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు భోజనాలను అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తన తల్లి జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు రవిశంకర్ తెలిపారు. వృద్ధులను గౌరవించడం, వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలి

### మంత్రి టీజీ భరత్‌కు వినతిపత్రం అందజేసిన ఆర్యవైశ్యులు



**వేంపల్లె,జూన్06.అక్షర టైమ్స్:-** స్థానిక పట్టణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాల ఏర్పాటుకు కృషి చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఆహార శుద్ధి శాఖల మంత్రి టీజీ భరత్‌ను వేంపల్లె ఆర్యవైశ్యులు కోరారు. ఈ మేరకు బీజేపీ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు దొంతు సుమన్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు ముంటిమడుగు సురేష్‌బాబు, ఆర్యవైశ్య యువజన సంఘం కార్యదర్శి దొంతు సతీష్ కడపలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై మంత్రి టీజీ భరత్ సానుకూలంగా స్పందిస్తూ విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# వ్యవసాయానికి విద్యుత్ సరఫరా వేళలు మార్చాలి

### ఏపీఎస్పీడీసీఎల్ డీఈకు జనసేన పార్టీ నేత చలపతి వినతి



**వేంపల్లె,జూన్06.అక్షర టైమ్స్:-** రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయానికి విద్యుత్ సరఫరా వేళలను మార్చాలని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత పోతిరెడ్డి వెంకట చలపతి కోరారు. ఈ మేరకు శనివారం పులివెందులలో ఇటీవల పదోన్నతి పొంది డీఈగా బాధ్యతలు స్వీకరించిన నాగేంద్ర ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ, వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ గ్రామ పంచాయతీ పరిధిలోని వీరన్నగట్టుపల్లి, ఇడుపులపాయ గ్రామాల రైతులు బోర్ల కింద వరి సాగుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో వ్యవసాయ విద్యుత్ సరఫరా ఉదయం 7.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు అందుతుండటంతో సాగు పనులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గతంలో మాదిరిగా ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని డీఈను కోరినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఇడుపులపాయ పంచాయతీ పరిధి రైతులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపడతామని డీఈ నాగేంద్ర ప్రసాద్ హామీ ఇచ్చినట్లు చలపతి తెలిపారు.

# వాహనాల తనిఖీ నిర్వహించిన యస్.ఐ కొండారెడ్డి



**బద్వేల్,జూన్06,అక్షర టైమ్స్:-** బద్వేల్ పట్టణం లోని నాలుగు రోడ్ల కూడలి వద్ద శనివారం సాయంత్రం బద్వేల్ అర్బన్ ఎస్ఐ కొండారెడ్డి తన సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు.పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను నివారించడం, రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించారు.?ఈ సందర్భంగా ఎస్ఐ కొండారెడ్డి మాట్లాడుతూ రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలను నిలిపి ఉంచి ఇతర ప్రయాణికులకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని వాహనదారులకు సూచించారు.మద్యం సేవించి,ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపకూడదన్నారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### జూన్ 8న కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళనలు

### జూన్ 16న ఛలో విజయవాడ కార్యక్రమం

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేసీ బాదుల్లా



**వేంపల్లె,జూన్06.అక్షర టైమ్స్:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పారిశుధ్య, సెక్యూరిటీ ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి కేసీ బాదుల్లా డిమాండ్ చేశారు. శనివారం వేంపల్లిలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎంవోయూ ప్రకారం పీఎఫ్, ఈఎస్ఐ మినహాయించి రూ.13,960 వేతనం చెల్లించాల్సి ఉండగా, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు నిబంధనలు పాటించడం లేదని ఆరోపించారు. 50 సంవత్సరాలు దాటిన కార్మికులను తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులను శాశ్వతీకరించాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలు పాటించాలని ప్రశ్నించిన కార్మికులను బెదిరిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో జూన్ 8న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళనలు, జూన్ 16న ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బళ్లారపు రామాంజనేయులు, నాయకులు పి. సుబ్బరాయుడు, అంజనేయులు, రమణ, రవి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సత్య కుమార్ ను కలిసిన బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్



**బద్వేల్,జూన్06.అక్షర టైమ్స్:-** కడప జిల్లా పులివెందులలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణలో భాగంగా కడపకు విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ను బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్ జిల్లా పరిషత్ హాలులో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ జిల్లాలో యువతకు సంబంధించిన అంశాలు, బీజేవైఎం కార్యకలాపాలు, రాబోయే కార్యక్రమాలపై మంత్రితో చర్చించారు. మంత్రి సత్య కుమార్ యువ నాయకుల కృషిని అభినందిస్తూ, పార్టీ బలోపేతానికి యువశక్తి కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక భాజపా నేతలు, కార్యకర్తలు, బీజేవైఎం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరాశ్రయుల వసతి గృహానికి నిత్యావసర సరుకులు పంపిణీ



**బద్వేల్,జూన్06.అక్షర టైమ్స్:-** కడప జిల్లా పెండ్లిమర్రి మండలం మిట్టమీద పల్లె గ్రామానికి చెందిన టంగుటూరు సుభాన్, రమీజ కుమారుడు షాజిద్ రెండవ పుట్టినరోజు సందర్భంగా శనివారం బద్వేల్ పట్టణం తెలుగు గంగా కాలనీలో నిరాశ్రయుల వసతి గృహానికి నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ మాట్లాడుతూ మనుషులలో సేవా గుణం అనేది దేవుడు ఇచ్చిన వరం అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలన్నారు.ఆశ్రమం లోని నిరాశ్రాయులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో జర్నలిస్ట్ లు చాన్ బాషా, రహీం, సోహైల్ అహ్మద్, సుహాస్, సూరజ్, సుహాన్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

### తొట్టిగారి పల్లె వైద్య అధికారి రాజేష్ కుమార్



**బద్వేల్,జూన్06.అక్షర టైమ్స్:-** క్షయ వ్యాధి నిర్మూలనే, ప్రభుత్వ ధ్యేయమని తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలం, చింతలచెరువులో హ్యాండ్ హెల్త్ ఎక్స్రే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మందికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిగాయి. ప్రతి వ్యక్తికి భగవంతుడు మంచి ఆరోగ్యం ఇచ్చాడని, చెడు వ్యసనాలకు అలవాటుపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకుని, ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలన్నారు. 2030 నాటికి టీబీ వ్యాధిని అంతమొందించడం ప్రభుత్వ ధ్యేయంమన్నారు. 60 సంవత్సరాలు పైబడి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, పౌష్టిక ఆహార లోపం కలిగిన వారు, టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. టీబీ వ్యాధి నిర్ధారణ అయితే భయపడవలసిన అవసరం లేదని మంచి మందులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రావతి, టీబీ సూపర్వైజర్ నరసింహ ప్రసాద్ ,బ్రహ్మారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్ రావు, సిహెచ్వోలు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీలు వైద్యం చేస్తే చర్యలు తప్పవు

### డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ మల్లేష్



**బద్వేల్,జూన్06.అక్షర టైమ్స్:-** ఆర్ఎంపీలు వైద్యం చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని, డిప్యూటీ డి.ఎం. హెచ్. ఓ మల్లేష్ అన్నారు. బద్వేల్ పట్టణంలోని గత రెండు రోజులుగా ఆర్ఎంపి వైద్యశాలలు, మెడికల్ షాపులను తనిఖీలు నిర్వహించారు. ఎక్కడైనా సెలైన్ బాటిల్స్, సూదులు వేస్తున్నారా అని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ ఎవరైతే చట్టాన్ని అతిక్రమిస్తారో వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వైద్య బృందం నిరంతరం ఆర్ఎంపి వైద్యశాలలను తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వీరు సూది , సెలైన్ పెట్టిన కఠిన చర్యలు తీసుకోవడమే కాక, ఆసుపత్రిని సీజ్ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గోపవరం వైద్యాధికారి మహేశ్వర్ రెడ్డి, తొట్టిగారిపల్లి వైద్య అధికారి రాజేష్ కుమార్, గాంధీనగర్ వైద్య అధికారి శరత్ చంద్ర, వైద్య సిబ్బంది జనార్ధన్ రావులు పాల్గొన్నారు.

# నాటుసారా రహిత సమాజమే లక్ష్యం

### 'నవోదయం 2.0µ లో భాగంగా గడివేముల మండలం ఎల్ కే తాండ లో అవగాహన సదస్సు




**గడివేముల,జూన్06.అక్షర టైమ్స్:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నవోదయం 2.ా' కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి సాదు రవికుమార్ సూచనలు మేరకు ఈరోజు (శనివారం) గడివేముల మండలం ఎల్కేతాండ నందు నాటుసారా తయారీ, అమ్మకాల నివారణపై ఒక ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సదస్సులో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని, నాటుసారా వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ, ఈ వృత్తిని మానుకుని ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల ద్వారా గౌరవప్రదమైన జీవితాన్ని సాగించాలని పిలుపునిచ్చారు.అధికారుల ప్రసంగాలు - ముఖ్యమైన అంశాలు: ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు: నాటుసారా తయారీని పూర్తిగా మానుకునే కుటుంబాలకు ప్రభుత్వం తరపున ?15,000 ఆర్థిక సహాయం (ౡశీఱఅ) అందించి, కిరాణా దుకాణాలు, కూరగాయల వ్యాపారం, గొర్రెల పెంపకం లేదా బర్రెల పెంపకం వంటి స్వయం ఉపాధి మార్గాలను కల్పిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి: సారా తయారీ కుటుంబాల్లోని నిరుద్యోగ యువతీ యువకులకు డీఆర్డీఏ (ఐ=ఐూ) / ఉపాధి హామీ పథకం ద్వారా డ్రైవింగ్, టైలరింగ్, కంప్యూటర్స్ వంటి కోర్సులలో ఉచిత శిక్షణ ఇచ్చి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పిల్లల చదువులకు భరోసా: ఈ కుటుంబాలలోని పిల్లల భవిష్యత్తు కోసం గురుకుల పాఠశాలల్లో (=వంఱఐవత్‌ఖుశ్రీ ూఎష్ట్రశీశీశ్రీం) సీట్లు ఇప్పించి, వారి ఉన్నత చదువులకు, పోటీ పరీక్షలకు (జశీఎజూవ్‌ఱజవ జుఞఖఎం) మెటీరియల్స్ అందించి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఆరోగ్యం మరియు సంక్షేమం: నాటుసారా మహమ్మారి వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు.

# సంవత్సరాల తరబడి నివాసం ఉంటున్నాం ఖాళీ చేయమని అక్రమ నోటీసులు ఇవ్వడం సరికాదు

మండల కేంద్రమైన పెద్దకడుబూరులోని ఎస్సీ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం..

ఎస్సీ కాలనీ వాసుల మీద టిడిపి నాయకుడైనా బొగ్గుల తిక్కన్న అరాచకాలు చేయడం తగదు

కూటమి పార్టీ నాయకుల అండదండలతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కోసిగి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బొగ్గుల తిక్కన్న

డబ్బులు ఇవ్వలేదని టీడీపీ నాయకుడైన బొగ్గుల తిక్కన్న ఈ బాగోతానికి వడికట్టాడు

ఎస్సీలపై కూటమి నాయకులకు ఎందుకింత వివక్ష, ఎస్సీలమైన మాకు న్యాయం చేయాలని తహసీల్దార్ కు వినతి



**పెద్దకడుబూరు,ఏప్రిల్06.అక్షర టైమ్స్:-** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామ పరిధిలోని స్థానిక ఎస్సీ కాలనిలో సర్వేనెంబర్ 262ఎ3 లో 3.30 సెంట్ల భూమిలో గత 100 సంవత్సరాల నుండి ఎస్సీలు నివాసం ఉంటున్న వారిపై, టిడిపి నాయకుడు, కోసిగి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బొగ్గుల తిక్కన్న ఇటీవల అధికారులపై ఒత్తిడి తెచ్చి ఎస్సీలకు అక్రమ నోటీసులు ఇప్పించడం సరికాదని ఎస్సీ కాలనీవాసులు సుమారు 30 మంది తమ ఆవేదన వ్యక్తం చేశారు... అనంతరం శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వోకి ఫిర్యాదు చేసి వారితో ఉన్నటువంటి ఒరిజినల్ పట్టాలు చూపించడం జరిగింది. ఇవి దాదాపు 2005, 2006లో తాము నివాసం ఉంటున్న గుడిసెలకు పట్టాలు గతంలో ఇవ్వడం జరిగిందని తహసీల్దార్ కు తెలిపారు. 2016లో రెవెన్యూ డివిజనల్ అధికారి ఇచ్చిన రిపోర్ట్ మేరకు ఆర్సీ ఇ763/2015 తేదీ 02.03.2016 262/ఎ1 లో 1.16 సెంట్లు బర్రెల గ్రౌండ్, 262/ఎ2ఎ లో 2.30 సెంట్లలో పోలీస్ స్టేషన్, 262/ఎ3 లో 2.50 ఏ. సెంట్లలో ఎస్సీ కాలనీ, 262/ఎ3 లో 0.88 సెంట్లలో ఓపెన్ సైట్, 262/బి లో 1.54 సెంట్లలోఎస్సీ కాలనీ, 262/సి లో 0.09 సెంట్లలోఎస్సీ కాలనీ, మొత్తం 8.47 పై కనపర్చిన 262/ఎ3 లో 0.88 సెంట్లలో ఎవరు నివాసం లేరని అది మాత్రమే ఓపెన్ సైట్ గా నిర్ధారణ చేయడం జరిగిందని తెలిపారు. గతంలో ఈ ఓపెన్ సైట్ స్థలానికి టిడిపి నాయకుడు అయినటువంటి ఈ బొగ్గుల తిక్కన్న నకిలీ పట్టాలు సృష్టించి పెద్ద మొత్తంలో వసూళ్లు చేయడం జరిగిందని, ఒక పట్టాకు సుమారు 20,000 చొప్పున వసూలు చేసి పట్టాలు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. 262/ఎ3 లో 3.30 సెంట్లలో నివాసం ఉంటున్న వారి దగ్గర అక్రమంగా డబ్బులు డిమాండ్ చేయగా వారు తమ పట్టాలు 2005-2006 సంవత్సరంలో స్వయంగా మండల రెవెన్యూ తాసిల్దారు తమకు పట్టాలు ఇచ్చారని, నీకు డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించడం జరిగిందన్నారు. డబ్బులు ఇవ్వడానికి వారు నిరాకరించడంతో ఈ టీడీపీ నాయకుడు ఈ బాగోతానికి వడికట్టాడని ఆవేదనతో తహసీల్దార్ కు విన్నవించారు. 2016 తరువాత చేయించిన పట్టాలు ఎవరి దగ్గర లేవని, కానీ ఈ టిడిపి నాయకుడు కోసిగి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బొగ్గుల తిక్కన్న పార్టీ అండదండలతో 100 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న ఎస్సీ కాలనీ వాసులకు అధికారులపై ఒత్తిడి తెచ్చి సర్వే నంబర్ 262/ఎ3 లో ఉన్నటువంటి 30 మంది పేదవారిపై అక్రమ నోటీసులు ఇచ్చి వారిని కాళీ చేయించీ వారిని రోడ్డున పడేయాలని కుట్రపన్నుతున్నారని, మాకు న్యాయం చేయండి సరూ అంటూ వేడుకున్నారు. ఈ టిడిపి నాయకుడు ఇలా బెదిరిస్తే ఏవైనా ముడుపులు వస్తాయని ఆశతో ఈ పని చేస్తున్నాడన్నారు. ఈ విధంగా ఎస్సీ కాలనీ వాసులపై జూలూమ్ చేయమని టీడీపి అధినేతలైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారా, మరి మంత్రి నారా లోకేష్ ఏమైనా చెప్పారా లేకపోతే డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పాడా? కూటమి ప్రభుత్వం పేదవాళ్లకు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తామని చెప్పండం నిజమేనా, ప్రభుత్వం స్థలాలు ఇవ్వడం మాట దేవుడెరుగు కానీ ఉన్న స్థలాలను, స్థలాల్లో ఉన్న పేదలను నివాసముంటున్న వారిని టీడీపి నాయకుడు స్వయంగా ప్రజలను రోడ్డున పడేస్తున్నారన్నారు. ఈ నాయకుడి స్వలాభం పేదవారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వాపోయారు. నీవు ఎన్ని ప్రయత్నాలు చేసినా మేమెవరం భయపడమని ఎస్సీ కులానికి చెందిన 30 మంది బాధితులు హెచ్చరించారు. అనంతరం న్యాయం చేయాలనీ కోరుతూ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొగ్గుల నరసన్న, జి.శివయ్య,మద్రి అనిల్ , మేకల నరసన్న, మేకల షెద్రక్, జె .కుమార్ , కాకి సుందరం, జె.తిక్కమ్మ, మంచోది బొడ్డన్న, మేరమ్మ, జోతమ్మ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మీరు కొత్త కారు కొన్నారా? 1000 కి.మీ వరకు ఈ తప్పులు అస్సలు చేయకండి.. ఎందుకంటే..



చాలా మంది కొత్త కారు కొన్న తర్వాత కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. కొత్త కారు కొనుగోలు చేసిన తర్వాత మొదటి వెయ్యి కిలోమీటర్లు తిరిగే వరకు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. కొన్ని చేసే పొరపాట్ల కారణంగా ఆ ప్రభావం ఇంజిన్‌పై పడుతుంది. అంతేకాదు మైలేజీ, కారులోని భాగాలపై తీవ్ర ప్రభావం పడుతుందని టెక్ నిపుణులు సూచిస్తున్నారు.. కొత్త కారు కొనడం ప్రతి ఒక్కరికీ ఒక ప్రత్యేక క్షణం. కానీ దాని మొదటి 1000 కి.మీ మీ వాహనం దీర్ఘాయువు, మెరుగైన పనితీరుకు చాలా ముఖ్యమైనది. ఈ కాలాన్ని ఆటోమొబైల్ భాషలో 'రన్-ఇన్ పీరియడ్' అంటారు. ఇక్కడ ఇంజిన్, గేర్‌బాక్స్, ఇతర యాంత్రిక భాగాలు వాటి ఉత్తమ పనితీరు 'సెట్' చేయబడతాయి. ఈ సమయంలో తప్పుడు డ్రైవింగ్ అలవాట్లు వాహనం పనితీరు, మైలేజీపై చెడు ప్రభావాన్ని చూపుతాయి. మొదటి 1000 కి.మీ.లో గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన ఆ 15 విషయాల గురించి తెలుసుకుందాం. వేగాన్ని అదుపులో ఉంచుకోండి: మొదటి 1000 కి.మీ.లకు 60%-%80 కి.మీ/గం కంటే ఎక్కువ వేగంతో కారు నడపవద్దు. అధిక వేగం ఇంజిన్‌పై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. ఆకస్మిక ఎక్స్‌లేటర్, బ్రేకింగ్‌ను నివారించండి: త్వరగా వెళ్లాలనే ఆలోచనతో వేగవంతంగా వెళ్లడం లేదా గట్టిగా బ్రేకింగ్ చేయడం వల్ల ఇంజిన్, బ్రేక్ సిస్టమ్‌పై ఒత్తిడి పెరుగుతుంది. నెమ్మదిగా వేగవంతం చేయండి. మృదువైన బ్రేకింగ్‌ను ఉపయోగించండి. ఇంజిన్‌ను ఎక్కువసేపు ఐడిల్‌గా ఉంచవద్దు: ఇంజిన్‌ను ఎక్కువసేపు ఆన్ చేయడం వల్ల ఇంధనం వృధా అవుతుంది. ఇంధన పీడనం ప్రభావితం అవుతుంది. తరచుగా సుదూర హైవే డ్రైవింగ్‌ను నివారించండి: ఒకే వేగంతో నిరంతరం నడపడం వల్ల ఇంజిన్ త్వరగా వేడెక్కుతుంది. ని నియంత్రణలో ఉంచండి: ఇంజిన్‌ను 2500%-3000 ్రావీ% కంటే ఎక్కువ తీసుకోకండి. తద్వారా భాగాలు సులభంగా అమరిక అవుతుంది. ఓవర్‌లోడ్ చేయవద్దు: ప్రారంభ దశలో ఎక్కువ మంది ప్రయాణికులతో లేదా భారీ సామానుతో డ్రైవింగ్ చేయడాన్ని నివారించండి. ఏపీ సమతుల్య వినియోగం: అవసరమైనంతవరకే %ూజ%ని నడపండి. కానీ నిరంతరం పూర్తి స్థాయిలో ఆన్‌లో ఉంచవద్దు. గేర్ మార్చేటప్పుడు స్మూత్‌నెస్‌ను కాపాడుకోండి: అకస్మాత్తుగా గేర్లు మార్చడం వల్ల గేర్‌బాక్స్ దెబ్బతింటుంది.ఆయిల్, కూలెంట్ తనిఖీ చేయండి: ప్రతి 200%-%300 కి.మీ.కి ఇంజిన్ ఆయిల్, కూలెంట్ స్థాయిలను తనిఖీ చేయండి. మొదటి సర్వీస్‌ను సమయానికి పూర్తి చేయండి: సాధారణంగా మొదటి సర్వీస్ 1000 కి.మీ తర్వాత జరుగుతుంది. దానిని వాయిదా వేయకండి. టైర్ ఒత్తిడిని గమనించండి: సరికాని టైర్ ప్రెజర్ మైలేజ్, కంట్రోల్, టైర్ లైఫ్‌పై ప్రభావం చూపుతుంది. సస్పెన్షన్, స్టీరింగ్ తనిఖీ చేయండి: మీకు ఏదైనా అసాధారణ శబ్దం లేదా షాక్ అనిపిస్తే వెంటనే దాన్ని తనిఖీ చేయండి. ఆఫ్-రోడింగ్ మానుకోండి: ప్రారంభ దశలో కారును సాధారణ రోడ్లపై మాత్రమే నడపండి. ఎఇంధన ట్యాంక్ ఖాళీగా ఉండనివ్వవద్దు: తక్కువ ఇంధనంతో డ్రైవింగ్ చేయడం వల్ల ఇంజిన్, ఇంధన పంపు దెబ్బతింటాయి. కారు ప్రవర్తనను గమనించండి: ఏదైనా అసాధారణ శబ్దం, కంపనం లేదా పనితీరు క్షీణించినట్లయితే వెంటనే వర్క్‌షాప్‌ను సందర్శించండి.

# ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. రైల్వే స్టేషన్లలో ఫ్రీ వై-ఫై.. ఎలా కనెక్ట్ చేసుకోవాలంటే..




భారత ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే.. ఇండియన్ రైల్వేకు భారీగా నిధులు కేటాయించిన కేంద్రం.. డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఇకపై దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 6వేల 115 రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు ఉచిత హైస్పీడ్ వై-ఫై సౌకర్యం కల్పిస్తోంది. భారత ప్రభుత్వంమరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే.. ఇండియన్ రైల్వేకు భారీగా నిధులు కేటాయించిన కేంద్రం.. డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఇకపై దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 6వేల 115 రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు ఉచిత హైస్పీడ్ వై-ఫై సౌకర్యం కల్పిస్తోంది. రైల్వే ప్రయాణికులకు హైస్పీడ్ వై-ఫై కల్పిస్తున్నట్లు రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. న్యూఢిల్లీ, అహ్మదాబాద్, ముంబయి, కాచిగూడ, సికింద్రాబాద్ మొదలైన 6,115 రైల్వే స్టేషన్లలో సహా ఈ సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైల్వే సౌకర్యాలపై, ఉచిత వై-ఫై సేవ ఉన్న మొత్తం రైల్వే స్టేషన్ల సంఖ్యపై రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్ అడిగిన ప్రశ్నలకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఈ వై-ఫై సదుపాయంతో ప్రయాణికులు సినిమాలు, పాటలు, గేమ్స్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని.. అత్యవసరమైన సమయాల్లో స్టేషన్ పరిసరాల్లో ఆఫీస్ వర్క్ కూడా చేసుకోవచ్చని తెలిపారు.. రైల్వే సహకార సంస్థ 'రైల్‌టెల్' సహకారంతో దీనిని అందిస్తున్నట్లు తెలిపారు "భారతీయ రైల్వేలలోని దాదాపు అన్ని రైల్వే స్టేషన్లలో టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు అందించే 4%+/5+% కవరేజ్ ఉంది. ఈ నెట్‌వర్క్‌లను ప్రయాణికులు డేటా కనెక్టివిటీ కోసం కూడా ఉపయోగిస్తున్నారు.. ఫలితంగా ప్రయాణీకుల అనుభవం మెరుగుపడుతుంది. పైన పేర్కొన్న వాటితో పాటు, 6115 రైల్వే స్టేషన్లలో ఉచిత సేవలు కూడా అందించబడ్డాయి" అని వైష్ణవ్ అన్నారు.

### రైల్వే స్టేషన్లలో ని ఎలా కనెక్ట్ చేయాలి?

ఉచిత సేవలను ఉపయోగించి, ప్రయాణీకులు స్టేషన్ ప్రాంగణంలో హై డెఫినిషన్ (%ఎణ%) వీడియోలను చూడవచ్చు.. సినిమాలు, పాటలు, ఆటలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.. ఇంకా వారి ఆఫీస్ పని కూడా ఆన్‌లైన్‌లో చేసుకోవచ్చు. రైల్వే స్టేషన్‌లో ని ఎలా కనెక్ట్ చేసుకోవాలో తెలుసుకుందాం..

### మీ స్మార్ట్‌ఫోన్‌లో మోడ్‌ను ఆన్ చేయండి.

RailWire WiFi నెట్‌వర్క్‌ను ఎంచుకోండి.మొబైల్ నంబర్ ఎంటర్ చేసి, ద్వారా వన్-టైమ్ పాస్‌వర్డ్ పొందండి.OTP ని నమోదు చేసి, హై స్పీడ్ W iFi ని యాక్సెస్ చేయడం

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా సేవ కార్యక్రమాలకు కార్యాచరణ సిద్ధం



**ఆదోని,జూన్06.అక్షర టైమ్స్:-** దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం సాధించిన సుపరిపాలన 12 సంవత్సరాల విజయాలను, వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఓబీసీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సేవ- ప్రజా చైతన్యయాత్రలు నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈనెల 16 17 18 తేదీల్లో చేపట్టనున్న కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ కోసం కర్నూల్లో ముందస్తు కార్యచరణ సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, లబ్ధిదారులను మరింత చేరువ చేయడం, సేవా కార్యక్రమాల ద్వారా సమాజంతో మమేకం కావడం ఈ యాత్రల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, ఓ.బి.సి నాయకులు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీమోర్చా ఇన్చార్జి అశోక్, జోనల్ ఇన్చార్జి బంగారప్ప, జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఉల్చల లక్ష్మన్న నాయుడు, కౌన్సిలర్ ఓబీసీ సురేష్, జిల్లా మోర్చా ఉపా అధ్యక్షులు ఏ వి సురేష్ జిల్లా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఉమాపతి నాయుడు

సీఎం సహాయ నిధి కింద 56 కుటుంబాలకు గాను 18,04,242 లక్షల మంజూరు



**ఆదోని,జూన్06.అక్షర టైమ్స్:-** ఆదోని టిడిపి ఇన్చార్జి శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు ఉమాపతి నాయుడు క్యాంప్ కార్యాలయంలో శనివారం సీఎం సహాయనిధి కింద 56 కుటుంబాలకు గాను 18,04,242 లక్షల చెక్కులు బాధ్యతల కుటుంబాలకు పంపిణీ చేయడమైనది. గత 23 నెలల్లో ఇప్పటిదాకా 912 మంది లబ్ధిదారులకు రూ.2,30,92,018 కోట్లకు పైగా అందించారు. అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక కొండంత అండగా నిలుస్తోందని టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ... సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోమంది నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని అన్నారు. అనారోగ్యం వల్ల ఆపదలో ఉన్న కుటుంబాలు ఆ సంక్షోభాన్ని అధిగమించి, తిరిగి సాధారణ జీవనాన్ని కొనసాగించేందుకు ఈ నిధులు ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని తమ ఆర్థిక, ఆరోగ్య ఇబ్బందులను తొలగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేదల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. ఆసుపత్రుల్లో అత్యవసర చికిత్సల కోసం డబ్బులు చెల్లించలేని స్థితిలో ఉన్న వారికి ముందస్తుగా ఎల్ఓసీ కూడా మంజూరు చేస్తూ ప్రభుత్వం భరోసా ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి, అన్వర్ భాష, రాజేశ్వరి, షేక్ హమ్మద్, నాగరాజు, రామిరెడ్డి కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శారీరకంగా వాడుకొని మహిళ పరువుతీసిన ఇద్దరు నిందితులు అరెస్ట్

గ్రామ సమీపంలోని వాటర్ ట్యాంకు దగ్గర నిందితులను పట్టుకున్న పోలీసులు

ముచ్చిగిరి గ్రామానికి చెందిన బోయ రామాంజనేయులు, కురువ నరసన్న లను రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ మారుతి వెల్లడి

**పెద్దకడుబూరు,ఏప్రిల్06.అక్షర టైమ్స్:-** పెద్దకడబూరు మండల పరిధిలోని ముచ్చిగిరి గ్రామంలో ఇటీవల ఓ మహిళను శారీరకంగా వాడుకొని, ఆ దృశ్యాలను వీడియో రికార్డ్ చేసి వివిధ సోషల్ మీడియా గ్రూపులలో పోస్ట్ చేసి, ఆ మహిళ యొక్క పరువుతీసిన ఇద్దరు నిందితులను కల్లుకుంట గ్రామ సమీపంలోని వాటర్ ట్యాంకు దగ్గర వారిని పట్టుకొని అరెస్ట్ చేసినట్లు పెద్దకడుబూరు మండలం ఎస్ఐ మారుతి పత్రిక విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగింది. ముద్దాయిలైన బోయ రామాంజనేయులు తండ్రి పేరు రాముడు మరియు కురువ నరసన్న తండ్రి పేరు కురువ దానప్ప లపై పిఎస్ క్రైమ్ నెంబర్ 48/2026 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ముద్దాయిలు పెద్దకడబూరు మండలం ముచ్చిగిరి గ్రామానికి చెందిన వారు, అదే గ్రామానికి చెందిన ఒక మహిళను శారీరకంగా వాడుకుని,అదే సమయంలో శారీరకంగా కలిసిన వీడియోలు తీసి గ్రామంలోని పలువురికి చూపిస్తూ, ఆమెను గ్రామంలో తలెత్తకుండా చేసి, ఇబ్బందులకు గురిచేసిన, ఆ ఇద్దరినీ ఈ శనివారం 06/06/2026 వ తేదీన ఎస్సై మారుతి మరియు వారి పోలీస్ సిబ్బందితో కలిసి ముద్దాయిలను పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్లు ఎస్ఐ తెలిపారు.

# భారత్‌లో టెస్లా దూకుడు.. రెండో షోరూమ్ ప్రారంభం.. ఎక్కడో తెలుసా?



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా, భారత్‌లో తమ అమ్మకాలను మరింత పెంచే ప్రక్రియను కొనసాగిస్తుంది. ఇప్పటికే ముంబైలో లొలి షోరూమ్‌ను ఏర్పాటు చేస్తూ భారత్ మార్కెట్‌లోకి అడుగుపెట్టిన టెస్లా.. నెల రోజుల వ్యవధిలోనే దేశ రాజధాని ఢిల్లీలో తన రెండో షోరూమ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం ఎన్‌సీఆర్ ప్రాంతంలోని ఏరోసిటీలోని వరల్డ్‌మార్క్ 3 కాంప్లెక్స్‌లో ఈ కొత్త టెస్లా షోరూమ్‌ను ప్రారంభించింది. ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా, భారత్‌లో తమ వాహనాల మార్కెట్‌ను వేగంగా పెంచుకుంటుంది.ఇప్పటికే ముంబైలో లొలి షోరూమ్‌ను ఏర్పాటు చేస్తూ భారత్ మార్కెట్‌లోకి అడుగుపెట్టిన టెస్లా.. నెల రోజుల వ్యవధిలోనే దేశ రాజధాని ఢిల్లీలో తన రెండో షోరూమ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ షోరూమ్‌ను కేవలం కార్ల విక్రయ కేంద్రంగా మాత్రమే కాకుండా, ఒక అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌గా కొనుగోలు దారులకు అందుబాటులో ఉండనుంది. ఈ షోరూమ్‌లో ప్రస్తుతానికి టెస్లా( మోడల్ ) కార్లు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడికి వచ్చే కస్టమర్లు ఈ కార్లను దగ్గరగా పరిశీలించవచ్చు. కారు కొనుగోలు ప్రక్రియతో పాటు చార్జింగ్ ఆప్షన్ల గురించి పూర్తి వివరాలను ఇక్కడి నుంచి తెలుసుకోవచ్చు. ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ ప్రస్తుతం భారత మార్కెట్లోకి టెస్లా "మోడల్ వై'ను మాత్రమే అందుబాటులోకి తీకొచ్చింది.